క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌అర్బన్: మండలంలోని చిలాటి గూడ గ్రామానికి చెందిన పిపిరె ప్రభాకర్ వై ద్యానికి అవసరమయ్యే ఖర్చుల కోసం శుక్ర వారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బా ధిత కుటుంబానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి రూ.లక్ష ఎల్‌వోసీ అందజేశారు. ప్రభాకర్ అనారోగ్యం తో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందజేస్తు న్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



విగ్రహాలను గంగ స్నానానికి తీసుకెళ్లిన భక్తులు

దహెగాం: మండలంలోని బీబ్రా గ్రామంలో శ్రీలక్ష్మి వేంకటేశ్వర సహిత సద్గురు సాయినాథ దేవాలయం వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలోని దేవుళ్ల విగ్రహాలను గ్రామ సమీపంలోని పెద్ద వాగు వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వ హించి జలాభిషేకం చేశారు. అనంతరం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై గంగన్న



ఎస్పీకి పూలమొక్క అందజేస్తున్న ఎస్సై గంగన్న

ఆసిఫాబాద్‌అర్బన్: లింగాపూర్ ఎస్సైగా శుక్ర వారం బాధ్యతలు స్వీకరించిన గంగన్న జిల్లా కేంద్రంలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావును మర్యా దపూర్వకంగా కలిసి, ఆయనకు పూలమొక్క అందించారు.

లింగాపూర్ ఎస్సై బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై గంగన్న

లింగాపూర్: మండల నూతన ఎస్సైగా గంగన్న మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్లు గా ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ బెజ్జూర్‌కు బదిలీపై వెళ్లారు.

బెజ్జూర్ ఎస్సైగా ప్రవీణ్‌కుమార్..



బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్ కుమార్

బెజ్జూర్: బెజ్జూర్ నూతన ఎస్సైగా కె.ప్రవీణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన విక్రమ్‌ను ఆసిఫాబాద్‌కు అటాచ్డ్ చేశారు. కాగా పోలీసుస్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న విక్రమ్‌తో పాటు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమా ర్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

ట్రాన్స్‌జెండర్స్ ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న హిజ్రాలు

వాంకిడి: మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన చాప్లె ప్రకాశ్ ఇల్లు ఇటీవల అగ్నిప్రమా దంలో దగ్ధం కాగా జిల్లాలోని తేజశ్విని ట్రాన్స్ జెండర్స్ కమిటీ సభ్యులు ఆర్థికసాయం అంద జేశారు. శుక్రవారం బాధితులను కలిసి పరామ ర్శించారు. అగ్ని ప్రమాదంలో తీవ్ర ఆస్తినష్టం జరిగిందని తెలుసుకుని రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దీంతో పలువురు వారిని అభినందించారు.

కరెంట్ లేక కష్టాలు..!

- ఏళ్లుగా చీకటిలోనే నివాసం
- విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చేందుకు అధికారుల విముఖత
- ఇళ్ల యజమానులే ఖర్చు భరించాలంటున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న కొత్తకాలనీ వాసులు



కట్టిన ఇంటిపన్ను రశీదు



నూతనంగా నిర్మించిన ఇళ్లు

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని కొత్తకాలనీ సమీపంలో ఇళ్లు నిర్మించుకుని ఏళ్లు గడుస్తున్నా విద్యుత్ కనెక్షన్లు లేక చిమ్మచీకట్లోనే కాలం వెళ్లదీస్తు న్నారు. ఏళ్లుగా కనెక్షన్ల కోసం అధికారులకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యా రని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కరెంట్ లేక తిప్పలు..

మండల కేంద్రంలోని కొత్తకాలనీ సమీపంలో సుమారు 20 కుటుంబాలకు చెందిన వారు ప్రైవేటు వ్యక్తి నుంచి స్థలం కొనుగోలు చేసి కొత్త ఇంటి నిర్మా ణాలు చేపట్టారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి ఏళ్లు గడుస్తున్నా విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నూతన కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నా విద్యుత్తు కొత్త లైన్ నిర్మాణం లేదని, నూతన లైన్ నిర్మాణానికి, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు సుమారు రూ. 70 వేల నుంచి రూ. లక్ష ఖర్చవుతుందని, వీటిని ఇళ్ల యజమాను లు చెల్లించాలని విద్యుత్తు శాఖ అధికారులు సమా ధానం ఇచ్చారు. దీంతో నూతన ఇంటి నిర్మాణ యజమానులు ఏమి చెయ్యాలో అర్థంకాక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

చీకటిలోనే..

మండల కేంద్రంలోని కొత్తకాలనీ సమీపంలోనే నూతనంగా నిర్మించుకున్న 20 ఇళ్లకు కరెంటు లేక గత మూడు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికు లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు సం వత్సరాలుగా నూతన ఇళ్లు నిర్మించుకుని చీకటిలోనే కాలం వెళ్లదీస్తున్నామని, వర్షాకాలంలో బురదతో పాటు విషపురుగులతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల తో చిమ్మచీకటిలో కాలం వెళ్లదీస్తున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కొత్తకాలనీ సమీపంలో ఉన్న నూతన ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇంటి పన్నులు చెల్లించినా..

కొత్తకాలనీలో నూతన ఇంటి నిర్మాణాలకు సంబంధించిన ఇంటి పన్నులు గత రెండేళ్లు గా చెల్లిస్తున్నా నూతన ఇంటికి విద్యుత్తు కనె క్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్తు లైన్ నిర్మాణానికి నూతన విద్యుత్తు స్తంభాలు సిద్ధంగా ఉన్నా విద్యుత్తుశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..



సిర్పూర్(టి) గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకాలనీకి ఆనుకుని నూతనంగా ఇళ్లు నిర్మించుకున్నాం. మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంటికి కరెంటు కనెక్షన్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కరెంట్ లేక ప్రతిరోజు పడే ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి.
– నవ్‌గడె లలిత

అధికారులు స్పందించాలి..



గ్రామపంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులు నూతన విద్యుత్తు కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నా పట్టించుకోవడం లేదు. ఇంటి పన్నులు కడుతున్నామని విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలని వేడుకుంటున్నా విద్యుత్ అధికారులు నూతన లైన్‌కోసం ఖర్చవుతుందని, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు కోసం డీడీలు చెల్లించాలని వేధిస్తున్నారు. అధికారులు స్పందించాలి.
– మొహ్మద్ సమీర్

కార్మిక సమస్యల పరిష్కారం కోసమే బాయిబాట

రెబ్బెన: సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరి ష్కారానికి కృషి చేసేందుకు బాయిబాట కార్యక్ర మాన్ని చేపట్టినట్లు ఆ సంఘం ఏరియా ఉపాధ్య క్షుడు పేరం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బెల్లంప ల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో బాయిబాట కార్యక్రమంలో భాగంగా కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్మికులందరికి యూని ఫాం ఒకేసారి అందించాలని, సీ2 టైపు క్వార్టర్స్ లను క్లరికల్ సిబ్బంకి కేటాయించాలన్నారు. అనం తరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓసీపీ మేనేజర్ శంకర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంగెం ప్రకాశ్‌రావు, ఏరియా కార్యదర్శి మాధవకృష్ణ, నా రాయణ, సెంట్రల్ కమిటీ నాయకులు సంజీవరెడ్డి, అసిస్టెంట్ కార్యదర్శి ప్రభాకర్, రాజేశం, నాయకు లు స్వామి, షిఫ్ట్ ఇన్‌చార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కౌటాల: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ ఎస్జీఎఫ్ పోటీలకు కౌటాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై నట్లు హెచ్‌ఎం నారాయణ్‌సింగ్ తెలిపారు. శుక్ర వారం పాఠశాలలో విద్యార్థులు ప్రతిభ, శ్రీకాంత్, రాజేశ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా జోనల్ లెవల్ అండర్–17 నెట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో మహబూబాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, రాంచందర్, చారి, శ్యాంరావు, రయీస్ అహ్మద్, సంధ్య, యేసుమణి, పీఈటీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్‌అర్బన్: సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జన్కాపూర్ ఎస్‌బీఐ మేనే జర్ జీవన్, గోలేటి మేనేజర్ ప్రేంచంద్, రెబ్బెన బ్యాంక్ మేనేజర్ యాదవ్‌రావ్‌లు సూచించారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన ఫ్రాడ్ అవేర్నెస్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మోసాల నుంచి తప్పించుకునేందుకు అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షుడు కర్నాగౌడ్, బాలశ్రీ రాములు, శంకర్, నర్సయ్య, మ ల్లయ్య, మధుసు ధన్‌గౌడ్, లింగన్న, అమృత్‌రావ్, స త్తమ్మ, పోచన్న, ప్రసాద్, మధుకర్, భద్రయ్య పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జయంతి వేడుకలు

ఆసిఫాబాద్‌అర్బన్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రం లోని గుండి రహదారి సమీపాన గల సత్యసాయి సేవాసదన్‌లో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సేవాస దన్‌లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు మహా చండీయాగం

కౌటాల: మొగడ్‌దగడ్ శ్రీ సత్యసాయి బాబా ఆల యంలో శనివారం మహా చండీయాగం నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మణిరాం తెలి పారు. సత్యసాయి బాబా జన్మదినం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆల యంలో నేడు ఉదయం 7 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు ప్రత్యేక భజన కార్యక్రమంతో పాటు మహా ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

‘ప్రభుత్వం హామీలు అమలు చేయాలి’



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: గత అసెంబ్లీ ఎన్నికల సమ యంలో ఆసరా పెన్షన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకుడు అరిగెల మల్లిఖార్జున్ డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపుపై ఈనెల 18వ తేదీ నుంచి 22వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్ర వారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవ్‌రావ్ లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ కార్యా లయం ఎదుట నిరసన చేపట్టారు. నిరసనకు కెర మెరి మాజీ ఎంపీపీ ఉత్తంనాయక్‌తో కలిసి మద్దతు ప్రకటించారు. నాయకులు సుంకరి పెంటయ్య, రేగుంట మహేశ్, ఇస్లాం బిన్ హసన్, శ్రీనివాస్, రాజయ్య, మూర్తి, నారాయణగౌడ్, నర్సుబాయి, తిరుపతమ్మ, లక్ష్మి, అశోక్, మొండి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

వాంకిడి: మండలంలోని కనర్‌గాం ప్రాథమికోన్నత పాఠశాలలో రమేశ్ కళాజాత బృందం ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు ఆటపాటలతో, మ్యాజిక్‌షోలు నిర్వహించి బ్యాంకు సేవలను వివరించారు. అనంతరం మేనే జర్ జాడి కృష్ణ మాట్లాడుతూ బ్యాంకులో పొదుపు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవ గాహన కల్పించారు. ప్రభుత్వాల నుంచి బ్యాంకుల ద్వారా పిల్లలకు, పెద్దలకు అందిస్తున్న బీమా పథ కాలను వివరించారు. ఫీల్డ్ ఆఫీసర్, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

సిర్పూర్(టి): బాలబాలికలు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉమెన్ ఎస్సై తిరుమల అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో జిల్లా భరోసా టీం, కాగజ్‌నగర్ డివిజన్ షీటీంల ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాలబాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, తదితర మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవ సర సేవల కోసం డయల్ 100, భరోసా ఫోన్ నం బర్ 87126 70561, కాగజ్‌నగర్ డివిజన్ షీటీం ఫోన్ నంబర్ 87126 70565, చైల్డ్ హెల్ప్‌లైన్ నం బర్ 1098 నంబర్లకు సంప్రదించాలన్నారు. షీటీం, భరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా తరగతులు

కౌటాల: మండలంలోని గురుడుపేట గ్రామంలో శనివారం నుంచి ఉచిత యోగా తరగతులు నిర్వ హించనున్నట్లు ఆయుష్ యోగా నిర్వాహకులు దాసరి వినోద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి గురుడుపేటలోని రైతు వేదిక సమీపంలోని ప్రభుత్వ ఆయుర్వేద యోగా భవనం లో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జోరుగా బెల్ట్ దందా

- నిబంధనలకు విరుద్ధంగా షాపుల ఏర్పాటు
- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- పట్టించుకోని అధికారులు



లింగాపూర్‌లోని వైన్స్ షాపు

లింగాపూర్: మండలంలోని పల్లెల్లో బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కాల నీలు, హోటళ్లు, కిరాణా షాపులు, ఇళ్లల్లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. క్వార్టర్‌పై ఎమ్మా ర్పీ కంటే రూ.20, బీరుకు రూ 20 అదనంగా వసూ లు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల దందా కొనసాగుతున్నా ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించు కోవడం లేదు. మండలంలోని 14 గ్రామ పంచాయ తీల్లో 50కిపైగా మద్యం బెల్టు షాపులు ఉన్నాయం టే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

రొటేషన్ పద్ధతిలో..

మండల కేంద్రంలో ఉన్న ఒకే వైన్స్ షాపు ద్వారా మద్యం బాటిళ్లు పల్లెలకు తరలుతున్నాయి. ఈ వ్యవహారం రొటేషన్ పద్ధతిన (వారానికోసారి) సాగుతోంది. వైన్స్ యజమాని ఇలా మద్యాన్ని హోల్‌సేల్ ధరకు బెల్ట్‌షాపు నిర్వాహకులకు విక్ర యించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో బాటి ల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. బెల్ట్‌షాపుల నిర్వాహకులు గ్రామాల్లో మరో రూ.10 లాభంతో విక్రయిస్తు న్నారు. బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేసేవారికి ఒక్కో బాటిల్‌పై రూ.20 అదనంగా చెల్లిస్తున్నారు. వైన్స్ షాపు కన్నా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయడం ద్వారానే అధిక ఆదాయం పొందుతున్నా రనే విమర్శలు వస్తున్నాయి.

చర్యలు శూన్యం

వైన్స్ షాపు నుంచి బెల్టుషాపులకు అధిక ధరలకు మద్యం తరలుతోంది. సిండికేట్ వ్యాపారం గ్రామా ల్లో బెల్ట్‌షాపుల రూపంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. అధిక ధరలకు మ ద్యం విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. మద్యం షాపుల్లో కూర్చోడానికి సరిపడా సౌకర్యాలు కూడా లేదని విమర్శలు వస్తున్నాయి.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

తిర్యాణి: విద్యార్థుల్లో పఠనాసక్తిని పెం పొందించాలని ఎంఈవో అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని భీమారం మండల పరిషత్ పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ గ్రంథాల యాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ పిల్లలకు పుస్తకాలను చదవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు వివరిం చారు. లైబ్రరీ పీరియడ్‌లో పిల్లల చేత పఠన కృత్యములు నిర్వహించాలని ఉపా ధ్యాయులకు సూచించారు. గ్రంథాల యంలో సుమారు 700 రకాల కథల పుస్త కాలు తెలుగు, ఇంగ్లిష్, గోండి,కోలామి భాషల్లో ఉన్నాయన్నారు.

‘రుచికరమైన వంటలు చేయాలి’



మాట్లాడుతున్న డీటీడీవో రమాదేవి

ఆసిఫాబాద్‌రూరల్: ఆశ్రమ పాఠశాలలో రుచికర మైన వంటలు చేయాలని డీటీడీవో రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడాపాఠశాల, ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న కుక్, కామాటిలకు ఒక రోజు ఓరియంటే షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా డీటీడీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంటగదు లు, స్టాక్ రూంలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాల న్నారు. తాజా కూరగాయలు వాడాలని సూచిం చారు. కార్యక్రమంలో జీసీడీవో శకుంతల, ఏటీడీ వో చిరంజీవి, డీఎస్‌వో మీనారెడ్డి, వైద్యులు వినోద్, హెచ్‌ఎం జంగు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లింగాపూర్: లింగాపూర్, సిర్పూర్(యూ) మండ లాల్లో 33/11కేవీ ఉప కేంద్రంలో నెలవారి మరమ్మ తుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అఖిల్‌అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

9483 కుటుంబాల సర్వే పూర్తి



గోయగాంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంఈవో ఆడే ప్రకాశ్

కెరమెరి: మండలంలోని వివి ధ గ్రామాల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే శుక్రవారం 9483 కుటుంబాలకు పూర్త య్యింది. 31 గ్రామ పంచా యతీల్లో మొత్తం 10,200 కుటుంబాలు ఉండగా, శుక్ర వారం 306 కుటుంబాల్లో సర్వే కొనసాగింది. ఉపాధ్యా యులు, గ్రామ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో అంజద్ పాషా, తహసీల్దార్ దత్తుప్రసాద్, మండల విద్యాధికారి ఆడే ప్రకాశ్, ఇతర సూపర్‌వైజర్లు పర్యవేక్షించారు.